# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 123 క్రిష్ణా, బుధవారం 28 - 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఏపీ సీఎం చంద్రబాబు దినచర్య ఇదే.. ఆయన డైలీ తినేది ఇదే.



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 27,** ఆంధ్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దినచర్య, ఆయన వ్యక్తిత్వాన్ని గురించి నారా భువనేశ్వరి గారు గతంలో ఓ సందర్భంలో వివరించారు. చంద్రబాబు నాయుడు అత్యంత క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, ఆయన దినచర్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భువనేశ్వరి ఇచ్చిన వివరాల ప్రకారం.. చంద్రబాబు నాయుడు సాధారణంగా ఉదయం 4 నుంచి 4:30 గంటల మధ్య నిద్రలేస్తారు. అయితే, ఒక్కోసారి అర్ధరాత్రి 12 లేదా ఒంటి గంట వరకు పని చేయాల్సి వస్తే, ఆ మేరకు అదనంగా రెండు నుంచి మూడు గంటల విశ్రాంతి తీసుకుంటారని ఆమె తెలిపారు. ఉదయం నిద్రలేచిన తర్వాత సీఎం.. ప్రాణాయామం, కార్డియో, స్ట్రెంథెనింగ్ వర్కవుట్?లతో కూడిన వ్యాయామాలను క్రమం తప్పకుండా చేస్తారు. వ్యాయామం అనంతరం అల్పాహారం తీసుకుని తన దైనందిన కార్యకలాపాలను ప్రారంభిస్తారు. సీఎం గతంలో సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల కొన్ని ఎసిడిటీ సమస్యలు ఎదుర్కొన్నారని, ఆ తర్వాత ఆయన సమయానికి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకున్నారని ఆమె తెలిపారు.

సీఎం డైట్ ఏంటంటే..?

సీఎం చంద్రబాబు నాయుడు తన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సంరక్షణ విధానాలపై మొన్నామధ్య మాట్లాడారు. ప్రస్తుతం చాలా మంది కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న వరి అన్నం తినడం తగ్గించారని, తాను కూడా రైస్ కాకుండా కూరగాయలు, ప్రోటీన్?తో కూడిన ఆహారానికి అలవాటు పడ్డానని తెలిపారు. తన వ్యక్తిగత దినచర్యలో భాగంగా, ఉదయం అల్పాహారం తీసుకోకుండా కేవలం ఆమ్లెట్ మాత్రమే తీసుకుంటానని, ఇది తాను తన జీవితంలో చేసుకున్న ఒక ప్రధాన మార్పు అని వివరించారు. ఇక సాయంత్రం ఆయన ఆరున్నర, ఏడు లోపు డిన్నర్ కంప్లీట్ చేస్తారట. ఈ ఆహారపు అలవాట్ల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని, షుగర్ వంటి సమస్యలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా ఆహారపు అలవాట్లను పంచుకుంటూ, ఆరోగ్యానికి పౌష్టికాహారం, జీవనశైలి ముఖ్యమని తెలిపారు. రైస్ నుంచి ప్రోటీన్, మిల్లెట్స్, పండ్లు, కూరగాయలకు మారాలని సూచించారు.

తాను వ్యక్తిగతంగా తన ఆరోగ్యాన్ని పర్యవేక్షించుకోవడానికి సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ఆరా రింగ్ ధరించి నిద్ర నాణ్యత, హృదయ స్పందన రేటు, శరీర సంసిద్ధతను పరిశీలిస్తానని చెప్పారు. శరీర సంసిద్ధత తక్కువగా ఉన్నప్పుడు ఎక్కువసేపు నిద్రపోతానని పేర్కొన్నారు. అలాగే, అల్ట్రా హ్యూమన్ సెన్సార్ ద్వారా గ్లూకోజ్ స్థాయిలను తెలుసుకుని, అవసరాన్ని బట్టి ఆహారాన్ని తీసుకుంటానని స్పష్టం చేశారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఈ సందర్భంగా ఆయన సందేశం ఇచ్చారు.

## ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే లక్ష్యం: చంద్రబాబు



**క్రైం కౌంటర్ న్యూస్,** అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ కేడర్‌కు సీఎం దిశానిర్దేశం చేశారు. పార్టీ రోజురోజుకూ మరింత సమర్థవంతంగా పని చేసేలా బలోపేతం కావాలని పేర్కొన్నారు. అందుకే పార్టీలో యువతకు కీలక బాధ్యతలు అప్పగించామని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం మంది కొత్త వారికి, విద్యావంతులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామని గుర్తు చేశారు. దేశంలోనే యువ పార్లమెంట్ కలిగిన పార్టీగా టీడీపీ నిలిచిందని వ్యాఖ్యానించారు.సమర్థులకే పెద్దపీట..

సమర్థులకే పెద్దపీట వేసినట్టు వెల్లడించిన సీఎం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే పార్టీ కార్యక్రమాలకు అధ్యక్షులు, సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో నివేదికలు తెప్పిస్తామని స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీల పాత్ర కీలకమని చంద్రబాబు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో పదవులు ఇచ్చేటప్పుడు కార్యకర్తల అభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు.

పది శాతం అదనంగా సాధించాలి..

జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే కనీసం పది శాతం అదనంగా సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి మరింత బలపడిందని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, నిర్లక్ష్యం వహించిన వారిని పక్కనపెడతామని హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేయాలని, వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవడం నాయకత్వం, శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యకర్తే పార్టీకి అధినేత

కార్యకర్తే పార్టీకి అధినేత అని స్పష్టం చేసిన చంద్రబాబు.. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పసుపు జెండా కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలని, కార్యకర్తల ద్వారానే పనులు జరగాలన్నారు. సీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అనంతపురం జిల్లా ఆదర్శంగా ఉందని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని తెలిపారు. డబ్బులతో మాత్రమే రాజకీయాలు నడవవని, ప్రజల నమ్మకమే అసలైన బలం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

పాత్ హౌల్ ఫ్రీ రోడ్లు

డీఎస్సీని సమయానికి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 6 వేల పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేల వరకు పెంచినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ఇప్పుడు పాత్ హౌల్ ఫ్రీ రోడ్ల దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పదవులు పొందిన వారి పనితీరును మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామని, సరిగా పనిచేయకపోతే అవకాశం వేరొకరికి ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పులు రావాలని సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో గెలిచేలా సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

**క్రైం కౌంటర్ న్యూస్,**కర్నూలు, జనవరి 27 రాష్ట్రంలో పెండింగ్, అసంపూర్తిగా ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమావేశమయ్యారు. రాయలసీమ జిల్లాలో కరువు నివారణ లక్ష్యంగా అసంపూర్తిగా ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఇంజనీర్లకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో తక్కువ నిధులు, తక్కువ సమయంలో పూర్తి చేసేందుకు అవకాశం ఉన్న 21 ప్రాజెక్టులకు ప్రాధాన్యత జాబితాలో చేర్చి, వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో వేదవతి, గాజులదిన్నె, అలగనూరు, హంద్రీనీవా ప్రాజెక్టులు చేర్చారు. వాటిని పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి పరిశీలిస్తే..

వేదవతి ప్రాజెక్టుపై ఆశలు

ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో తాగు, సాగునీరు అందించాలనే లక్ష్యంగా వేదవతి ఎత్తిపోతల పథకం చేపట్టారు. ఆంధ్ర-కర్ణాటక సరిహద్దున ప్రవహించే వేదవతి (హగరి) నుంచి నీటిని ఎత్తిపోసి కరువు నివారించవచ్చని రిటైర్డు ఈఈ, సీమ సాగునీటి నిపుణులు దివంగత సుబ్బరాయుడు ఈ ప్రాజెక్టుకు డిజైన్ చేశారు. ఆలూరు, హాలహర్వి, హొళగుంద, చిప్పగిరి, ఆదోని, కౌతాళం మండలాల్లో 80 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని, 253 గ్రామాలు, రెండు మున్సిపాలిటీల్లోని 10 లక్షల మంది జనాభాకు తాగునరు అందించే లక్ష్యంతో 2019 జనవరిలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. రూ.1,942.80 కోట్ల అంచనా వ్యయంతో పాలనామోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు టెండర్లు పిలిచారు. కాంట్రాక్టరుకు పనులను అప్పగించారు. పనులు మొదలయ్యాయి. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లు నిర్లక్ష్యం ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.

గాజులదిన్నెకు మోక్షం

గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థం పెంపు పనులు పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గోనెగండ్ల, కోడుమూరు, కృష్ణగిరి, దేవనకొండ, డోన్ మండలాల్లో పలు గ్రామాలకు సాగునీరు, కర్నూలు నగరం, కృష్ణగిరి, డోన్ పట్టణాలతో పాటు 125 గ్రామాలకు తాగునీరు, దామోదరం సంజీవయ్య సాగర్ (గాజులదిన్నె) జలాశయం అందిస్తుంది. ఆ ప్రాజెక్టు సామర్థం 4.5 టీఎంసీలు, కుడి, ఎడుమ కాలువల ద్వారా రబీ పంటకు 24,372 ఎకరాలకు సాగునీరు అందించాలి. బండగట్టు రక్షిత మంచినీటి పథకం ద్వారా ఒక్కటే 80 గ్రామాలకు పైగా తాగునీరు అందించాల్సి ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మిగనూరు పట్టణానికి తాగునీరు సరఫరా కోసం



ఈ ప్రాజెక్టు నుంచి పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లాల పునర్విభజన తర్వాత కర్నూలు జిల్లాకు మిగిలిన ఏకైన అతిపెద్ద ప్రాజెక్టు ఇది ఒక్కటే. గత సీఎం జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. గత టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా నుంచి గాజులదిన్నె ప్రాజెక్టుకు 3 టీఎంసీలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 7.5 టీఎంసీల సామర్థ్యానికి జలాశయం ఎత్తు పెంపు, గేట్ల మరమ్మతులకు రూ.108 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఇంతలోనే టీడీపీ ప్రభుత్వం పడిపోయి వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.57.35 కోట్లతో 5.5 టీఎంసీలకు ఆనకట్ట పెంచే పనులు చేపట్టారు. కాంట్రాక్టరుకు బిల్లులు ఇవ్వకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.

అలగనూరు కష్టాలకు చెక్

నంద్యాల జిల్లా మిడ్తూరు మండలం అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 2.96 టీఎంసీల సామర్థంతో నిర్మించారు. కడప-కర్నూలు జిల్లాలో కేసీ ఆయకట్టు సాగునీరు అందించాలని ప్రధానలక్ష్యం. ఈ జలాశయం ఆనకట్ట కుంగిపోయింది. 2017లో 2.50కిలోమీటర్ల నుంచి 2.75 కిలోమీటర్ల వరకు సుమారు 100 మీటర్ల మేర కుంగిపోయింది. అధికారులు తక్షణ మరమ్మతులు కోసం రూ.28 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. ఇంజనీర్లు నీళ్లు నింపడంతో 250 మీటర్లకు పైగా కుంగిపోయింది. 2019లో దాదాపు రూ.20లక్షలతో మళ్లీ తాత్కాలిక పనులు చేపట్టారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫలితంగా అలగనూరు రిజర్వాయర్ మరమ్మతుల ప్రతిపాదనల అంచనాలు రూ.65 కోట్లకు పైగా చేరాయి.

## నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్..

**క్రైం కౌంటర్ న్యూస** అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెగ్యులర్ ఉద్యోగాల భర్తీకి చర్యలు ప్రారంభించింది. మొత్తం 7,673 రెగ్యులర్ పోస్టుల నియామకానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీఎస్ఆర్టీసీ కోరింది. ఈ మేరకు ఆర్టీసీ పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. ఖాళీల్లో ప్రధానంగా 3,673 డ్రైవర్ పోస్టులు, 1,813 కండక్టర్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు డిపోలలో అవసరమైన మెకానిక్‌లు, శ్రామిక్‌లు, ఇతర సాంకేతిక విభాగాల ఉద్యోగాల భర్తీకి కూడా అనుమతి ఇవ్వాలని బోర్డు ప్రభుత్వాన్ని కోరింది.ఇదే సమావేశంలో కార్మికులకు సంబంధించి మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆన్‌కాల్ డ్రైవర్లకు అందిస్తున్న రోజువారీ వేతనాన్ని రూ.800 నుంచి రూ.1,000కు పెంచాలని నిర్ణయించారు. అలాగే డబుల్ డ్యూటీ నిర్వహిస్తున్న కండక్టర్లకు చెల్లించే మొత్తాన్ని రూ.900కు పెంచేందుకు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయాలతో ఆర్టీసీ సేవలు మరింత మెరుగుపడతాయని, ఉద్యోగులపై పని భారం తగ్గుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అకీరా నందన్



క్రైం కౌంటర్ న్యూస్, ఢిల్లీ, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్?లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్? ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్?లో పేర్కొన్నాడు అకీరా. ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్?స్టాగ్రామ్, ఫేస్?బుక్, ఎక్స్?లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

ఏఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు(ణవశ్రీష్టఱ ఎఱస్త్రష్ట జశీబతీ) నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్? ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్?ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది.

ఈ వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

# ఏపీ ప్రయోజనాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



క్రైం కౌంటర్ న్యూస్,న్యూఢిల్లీ, జనవరి 27: ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రయోజనాలతో పాటు దేశవ్యాప్త సమస్యలను లేవనెత్తినట్లు ఎంపీ తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భేటీలో ప్రధానంగా 16 ఏళ్లలోపు యువతకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా నిషేధించాలనే అంశంపై పార్లమెంట్?లో చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. పొగాకుపై సెస్ స్థానంలో జీఎస్టీ ప్రవేశపెట్టడం వల్ల చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగాకు వాణిజ్యం స్తంభించిపోయిందని.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ అంశంపై చర్చ జరిగి సమస్య పరిష్కారం జరగాలని కోరానన్నారు. ఛార్జ్?షీట్ నమోదైనా చాలా మంది క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, ఈ అంశంపైనా పార్లమెంటులో చర్చ అవసరమని లేవనెత్తినట్టు ఎంపీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరామన్నారు ఎంపీ. పూర్వోదయ పథకం కింద ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను చేర్చినట్లే ఆంధ్ర ప్రదేశ్?కూ ఈ పథకం వర్తింపజేయాలని.. దీనిపై చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద ఏపీకి 26 వేల కోట్లు మంజూరైనా.. రాష్ట్ర వాటా కింద నిధులు సమకూర్చాల్సి వస్తుందని, కేవలం రూ.2 వేల కోట్ల కేంద్ర నిధులు మాత్రమే వినియోగించుకున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చగలిగితే రాష్ట్రం వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ అంశంపై చర్చ జరగాలని ప్రతిపాదించామని లావు శ్రీకృష్ణదేరాయలు పేర్కొన్నారు.కాగా.. ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించింది కేంద్రం. ఈ సమావేశానికి వివిధ పార్టీల లోక్?సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, పిల్లి సుభాశ్ చంద్రబోస్, బీఆర్ఎస్ నుంచి కేఆర్.సురేశ్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జోరందుకున్న గ్రావెల్, మట్టి తవ్వకాలు

క్రైం కౌంటర్ న్యూస్, సత్యవేడు, జనవరి 27 : సత్యవేడు నియోజకవర్గంలో గ్రావెల్?,మట్టి తవ్వకాలు మళ్ళీ జోరందుకున్నాయి.వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా సాగిన గ్రావెల్? దందాకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నరపాటు బ్రేక్? పడింది. అయితే మళ్లీ గ్రావెల్? తవ్వకాలు ఊపందుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పక్కనున్న తమిళనాడులో భవన నిర్మాణాలు, అభివృద్ధి పనుల కోసం ఇక్కడి గ్రావెల్?కు చాలా డిమాండ్? ఉంది. దీంతో గ్రావెల్? మాఫియా అడ్డదారుల్లో అనుమతులు పొంది కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల్లో రాత్రి, పగలు అని తేడా లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి గ్రావెల్?ను భారీ స్థాయిలో చెన్నై తరలించి సొమ్ము చేసుకుంటోంది. ఫలితంగా సత్యవేడు, నాగలాపురం మండలాల్లో రహదారులు, గ్రామీణ రోడ్లు ధ్వంసమై ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. నాటి వైసీపీ ప్రభుత్వంలో మట్టి మాఫియా రెచ్చిపోయి ఎర్రమట్టి, గ్రావెల్?కు ఉన్న విపరీతమైన డిమాండ్?ను సొమ్ము చేసుకుని రూ. వందల కోట్లు దోపిడీ చేసి, పచ్చని ప్రకృతిని కనుమరుగు చేశారు. అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తూ కూర్చుంది. ఎన్?జీటీ, సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆదేశించినా అధికారులు మాత్రం నిబంధనలను అమలు చేయలేక పోయారు. ఫలితంగా నియోజకవర్గంలో రహదారులు ఛిద్రమై ప్రజలు ఇప్పటికీ ఆ బాధలు అనుభవిస్తూనే ఉన్నారు. సత్యవేడు, నాగలాపురం, మండలాల్లో రహదారులను ఒకసారి చూస్తే అప్పట్లో జరిగిన అక్రమ గ్రావెల్? తవ్వకాలు, ప్రకృతి విధ్వంసం కళ్ళకు కట్టినట్లు కనబడతాయి.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ గ్రావెల్? తవ్వకాలు ఆగడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మళ్ళీ ఇప్పుడు నియోజకవర్గంలో గ్రావెల్? మాఫియా కోరలు చాచింది. దీంతో సత్యవేడు, నాగలాపురం మండలాల్లో సుమారు 20 గ్రామాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పొంచిఉన్న ప్రమాదం

సత్యవేడు మండలంలోని జడేరి, ఏఎంపురం నాగలాపురం మండలంలోని గోళ్లవారికండ్రిగ తదితర గ్రామాల నుంచి నిత్యం వందకు పైగా టిప్పర్లు 50, 60 టన్నుల ఓవర్?లోడ్?తో ప్రయాణించడం వల్ల ఈ మార్గంలో రోడ్డు మొత్తం ధ్వంసమైంది. పరిశ్రమలకు వెళ్ళే కార్మికులు, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు



రోజూ నరకం అనుభవిస్తున్నారు. చిన్న పాటి సింగిల్? రోడ్డులో ఎదురుగా వచ్చే టిప్పర్ల బారినుంచి తప్పించుకోలేక గాయాలపాలవుతున్నారు. ఈ గ్రామాలనుంచి ఆస్పత్రికి అత్యవసరంగా వెళ్ళాలన్నా 108అంబులెన్స్? చేరుకోలేని పరిస్థితి నెలకొనివుంది. పలు గ్రామాల్లో భారీ వాహనాల తాకిడికి వాటర్? పైప్?లైన్లు పగిలి నీరందక ప్రజలు అవస్థ పడుతున్నారు.ఏదైనా టిప్పర్? బ్రేక్?డౌన్? అయి నిలిచిందంటే ఈ మార్గంలోని గ్రామాల ప్రజలు తమ ప్రయాణాలను వాయిదావేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది

108 వాహనం కూడా రావడం లేదు

గ్రావెల్? టిప్పర్ల రాకపోకలవల్ల రోడ్డు ధ్వంసమైపోయింది. ఎవరైనా గర్భిణులు కాన్పు కోసం ఆస్పత్రులకు తొందరగా వెళ్ళాలంటే టిప్పర్ల వల్ల 108 వాహనం కూడా సకాలంలో రావడం లేదు, ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకోవాలి

– పురుషోత్తం, కన్నావరం

రాత్రి వేళల్లో భయంగా ఉంది

టిప్పర్ల రాకపోకలతో రాత్రి వేళల్లో పనులు ముగించుకుని ఇంటికి రావాలంటే భయమేస్తోంది. టిప్పర్లు కనీసం రోడ్డు కూడా దిగడం లేదు. ఉన్నది చిన్న రోడ్డు. ఎక్కడ గుంత, ఎక్కడ పల్లం ఉందో తెలియదు. ఏదైనా పెద్ద ప్రమాదం జరగక ముందే అధికారులు, నాయకులు స్పందిస్తే బాగుంటుంది.

# వందేళ్ల వృక్షాలకు పునరుజ్జీవం రోడ్డు విస్తరణతో తొలగిస్తున్న భారీ వృక్షాలు



**‘ఆపరేషన్ పునర్ వనం’ పేరుతో వేరే చోట నాటుతున్న వైనం**

**పూజలు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**కొండకర్ల ఆవ వద్ద అనకాపల్లి ఉత్సవ్? ఏర్పాట్ల పరిశీలన**

క్రైం కౌంటర్ న్యూస్,అచ్యుతాపురం రూరల్, జనవరి 27 : అనకాపల్లి–అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో భాగంగా పలు చోట్ల భారీ వృలను తొలగించాల్సి వచ్చింది. అయితే వందల ఏళ్లనాటి వృలను పరిరక్షించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ‘ఆపరేషన్ పునర్వనం’ పేరుతో ఈ వృలను వేరేచోట నాటించాలని అధికారులను ఆదేశించింది. దీంతో కలెక్టర్ విజయకృష్ణన్, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్, జిల్లా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల మొదటి వారంలో ‘ఆపరేషన్ పునర్వనం’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వృక్షశాస్త్ర నిపుణుల పర్యవేక్షణలో అవసరంలేని మేర చెట్ల కొమ్మలను నరికించారు. చెట్టు మాను చుట్టూ భారీ గోతులు తీశారు. అనంతరం క్రేన్ల సాయంతో వృలను పెకలించి, భారీ ట్రాలర్లపైకి ఎక్కించి, దిబ్బపాలెం ఎస్ఈజ్ పునరావాస కాలనీ, కొండకర్ల ఆవ, అచ్యుతాపురం మండల కాంప్లెక్స్ ఆవరణలో నాటడానికి తరలిస్తున్నారు. కొండకర్ల ఆవ వద్దకు తరలించి భారీ వృన్ని.. అప్పటికే సిద్ధం చేసి పెద్ద గొయ్యిలో పాతారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కొబ్బరికాయ కొట్టి పూజచేశారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు వృక్ష సంపద కంటే సొంత సంపాదనే ధ్యేయంగా పరిపాలన సాగించారని ఆరోపించారు. రోడ్డు విస్తరణ కోసం తొలగిస్తున్న వందేళ్లపైబడిన భారీ వృలకు తిరిగి జీవం పోయాలనే ఆలోచన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్, కలెక్టర్ విజయకృష్ణన్లను ఆయన అభినందించారు.

ఉత్సవాలతో మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం రెండు రోజులపాటు నిర్వహించనున్న అనకాపల్లి ఉత్సవాలు జిల్లా వాసులకు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పిస్తాయని స్పీకర్ అయ్యన్న అన్నారు. కొండకర్ల ఆవ వద్ద ఉత్సవ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనకాపల్లి, ముత్యాలమ్మపాలెం బీచ్, కొండకర్ల ఆవ వద్ద జరిగే ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఆహ్లాదంగా గడపాలని కోరారు. కొండకర్ల ఆవ వద్ద స్థానిక వంటకాలు, మాడుగుల హల్వా, అరకు కాఫీ, ఏటికొప్పాక లక్కబొమ్మలు, తదితర స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎమ్మెల్యే విజయ్కుమార్, కలెక్టర్ విజయకృష్ణన్, కూటమి నాయకులు దాడి రత్నాకర్, భక్తసాయిరాం, పీలా తులసీరాం, జనపరెడ్డి శ్రీనివాసరావు, పిన్నమరాజు వాసు, ప్రగడ నాగేశ్వరరావు (జూనియర్), బొందల శ్యామ్, పప్పల రమణ, ద్వారపురెడ్డి బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

# లస్కర్ల భర్తీ ఎప్పుడో? ఆంధ్ర ప్రాజెక్టు పరిధిలో ఏడు పోస్టులు ఖాళీ

క్రైం కౌంటర్ న్యూస్, గజపతినగరం, జనవరి 27: సాగునీటి వ్యవస్థలో లస్కర్ల పాత్ర చాలా కీలకం. అయితే నాలుగు దశాబ్దాలుగా లస్కర్ల పోస్టులు ఖాళీ అవుతున్నా వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రావడంలేదు. ఆంధ్ర ప్రాజెక్టు పరిధిలో లస్కర్లతో పాటు ఇతర పోస్టులు 14 వరకు ఖాళీ ఉన్నాయి. దీంతో సాగునీటి సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఆంధ్ర ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా మెంటాడ, గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి మండలాల్లోని 9,600 ఎకరాలకు సాగునీరు అందుతుంది. దీని పరిధిలో 13 వంతుల కాలువ, బీవీ చానల్, ఎంఎన్ చానల్ కూడా ఉన్నాయి. 1999లో ఆంధ్ర ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. అప్పట్లో ఇరిగేషన్ శాఖలో విధులు నిర్వహించిన వారిలో చాలామంది రిటైర్డ్ అయ్యారు. అయితే, నేటికీ ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. దీంతో సాగునీటి కాలువల నిర్వహణ అగమ్యగోచరంగా మారింది. ఆంధ్ర ప్రాజెక్టుకు సంబంధించి 14 పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో లస్కర్లు–7, ఎలక్ట్రీషియన్ –1, హెల్పర్లు–2,ఆపరేటర్–1, ఫిట్టర్–1, వాచ్మెన్ –2 పోస్టులు ఉన్నాయి. మెయిన్ కెనాల్కు ప్రతి ఆరు కిలో మీటర్లు దూరంలో ఒక లస్కర్ను నియమించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే 13 వంతుల కాలువ, ఎం.ఎన్ చానల్, బీవీ చానల్ గేట్లు మరమ్మతులకు నోచుకోవడం లేదు. కొన్ని చోట్ల షట్టర్లు చోరీకి గురవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి చైర్మన్లు, డైరెక్టర్లను





నియమించినప్పటికీ వారు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

లస్కర్ల విధులు ఇలా.. ఆంధ్ర ప్రాజెక్టు కింద ఉన్న గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాలకు చెందిన పంట పొలాలలకు లస్కర్లు సాగునీటిని వదిలి పెట్టేవారు. ప్రతి ఆరు కిలో మీటర్ల చొప్పున లస్కర్లు ఉండి సాగునీటి పంపకాలు చేపట్టేవారు. రైతులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు వహించేవారు. షట్టర్లకు, తలుపులకు గ్రీజు పెట్టడం వంటి పనులు చేపట్టేవారు. కాలువల్లో పూడుక, పిచ్చిమొక్కలను తొలగించేవారు. ఇదంతా గతం. ప్రస్తుతం వారంతా రిటైర్డ్ అయ్యారు. వారిస్థానంలో కొత్త వారిని నియమించకపోవడంతో కాలువల నిర్వహణ అధ్వానంగా ఉంది.

# లిచీపై పరిశోధనలు బిహార్ నుంచి నాలుగు రకాల మొక్కల దిగుమతి

**హెచ్ఆర్‌యూలో ప్రయోగాత్మక సాగు**

**గిరిజన ప్రాంతానికి లిచీ సాగు అనుకూలమని నిర్ధారణ**



క్రైం కౌంటర్ న్యూస్,చింతపల్లి, జనవరి 27 స్థానిక ఉద్యాన పరిశోధన స్థానం(హెచ్ఆర్‌యూ)లో మేలిరకం లిచీ పండ్ల మొక్కలపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేపట్టారు. తొమ్మిదేళ్ల క్రితం ఉద్యాన పరిశోధన స్థానంలో లిచీపై పరిశోధనలు ప్రారంభించిన శాస్త్రవేత్తలు గిరిజన ప్రాంతం లిచీ సాగుకు అత్యంత అనుకూలమని నిర్ధారించారు. తొలి దశ పరిశోధనల్లో సాగు చేపట్టిన లిచీ మొక్కల దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో మేలిరకాలను గిరిజన రైతులకు అందజేసేందుకు పరిశోధనలు విస్తృతం చేశారు. రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతంలో లిచీ సాగును విస్తరింపజేయాలనే లక్ష్యంతో బిహార్ లిచీ పరిశోధన స్థానం నుంచి దిగుమతి చేసుకున్న నాలుగు రకాల మేలిరకం మొక్కలపై స్థానిక పరిశోధన స్థానంలో ప్రయోగాత్మక సాగును శాస్త్రవేత్తలు ప్రారంభించారు.

గిరిజన ప్రాంత రైతులకు లిచీ పంటను పరిచయం చేసేందుకు అనుకూల పరిస్థితులపై అధ్యయనం చేయాలని వెంకటరామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని నాటి టీడీపీ ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం అధికారుల సూచనల మేరకు 2016లో చింతపల్లి శాస్త్రవేత్తలు బిహార్ ముజాఫ్ఫర్పూర్ జాతీయ పరిశోధన కేంద్రం(ఎన్ఆర్‌సీ) నుంచి కొన్ని రకాల మొక్కలను దిగుమతి చేసుకుని ఉద్యాన పరిశోధన స్థానంలో నాట్లు వేశారు. ఉద్యాన పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు చేపట్టిన ప్రయోగాత్మక లిచీ సాగు మంచి ఫలితాలనిచ్చింది. 2016 నుంచి 2021 వరకు మొక్కల ఎదుగుదల, మొక్కలను ఆశించే చీడపీడలపై పరిశోధనలు జరిపారు. ప్రారంభం నుంచి మొక్కల ఎదుగుదల ఆశాజనకంగా వున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రయోగాత్మక సాగులో మొక్కలకు పెద్దగా చీడపీడలు ఆశించలేదు. 2022 నుంచి లిచీ మొక్కల నుంచి దిగుబడులు ప్రారంభమయ్యాయి. 2023 వరకు ఓ మాదిరిగా దిగుబడులు వచ్చాయి. 2024, 2025 దిగుబడులు గణనీయంగా పెరిగాయి.

నాణ్యమైన దిగుబడులు

శాస్త్రవేత్తలు చేపట్టిన తొలిదశ ప్రయోగాత్మక లిచీ సాగులో నాణ్యమైన దిగుబడులు సాధించారు. లిచీ పండ్లు ఆకర్షణీయమైన గులాబీ ఎరుపు వర్ణంలో ఉంటున్నాయి. పండ్ల పరిమాణం బాగుంది. పండ్లు తీపి, పులుపు రుచుల్లో ఉన్నాయి. పండ్ల రుచిలో తీపి శాతం అధికంగా ఉంటుంది. మొక్క కొమ్మల్లో గుత్తులుగా లిచీ పండ్ల దిగుబడులు వస్తున్నాయి. ఈ లిచీ పండ్లలోనూ మంచి పోషక విలువలు ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఒక్కొక్క మొక్క నుంచి 35 కిలోల లిచీ పండ్ల దిగుబడి వచ్చింది. పదో ఏడాది నుంచి దిగుబడులు గణనీయంగా పెరగనున్నాయి. వందేళ్ల వరకు ఈ మొక్కలు పండ్ల దిగుబడినిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.మేలిరకాలపై పరిశోధనలు

గిరిజన ప్రాంతానికి అనువైన మేలిరకం లిచీ మొక్కలను ఎంపిక చేసేందుకు బిహార్ ముజాఫ్ఫర్పూర్ జాతీయ లిచీ పరిశోధన స్థానం నుంచి నాలుగు రకాల మొక్కలను దిగుమతి చేసుకున్నారు. అఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్టు పండ్ల పథకంలో భాగంగా సంప్రదాయేతర ప్రాంతమైన గిరిజన ప్రాంతంలో లిచీపై పరిశోధనలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్ణయించాయి. ఈ మేరకు దిగుబడి, నాణ్యత, రంగు, రుచి ఆధారంగా చైనా, సాహి, బెదాన, గండకిలావిమా రకాలను దిగుమతి చేసుకున్నారు. ఈ నాలుగు రకాల మొక్కలను పరిశోధన స్థానంలో నాట్లు వేశారు.

15 ఏళ్లపాటు అధ్యయనం

పరిశోధన స్థానంలో నాట్లువేసిన నాలుగు రకాల మొక్కలపై 15 ఏళ్లపాటు పరిశోధనలు నిర్వహించనున్నారు. నాట్లు వేసిన మూడో ఏడాది నుంచి దిగుబడులు ప్రారంభమవుతాయి. ప్రతి ఏడాది వివిధ దశల్లో లిచీ మొక్కలపై పరిశోధనలు చేస్తారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసీ రైతులు లిచీ సాగు చేస్తున్నప్పటికి ఏ రకమనే స్పష్టత లేదు. పండ్లు కోత దశకు ముందు పగిలిపోతున్నాయి. పరిశోధన స్థానంలో సాగు ప్రారంభించిన నాలుగు రకాల మొక్కలు తెగుళ్లను ఏ విధంగా తట్టుకుంటున్నాయి?, ప్రాంతీయ వాతావరణం ఏ విధంగా సహకరిస్తుంది అనే కోణంలో అధ్యయనం చేస్తారు. ప్రధానంగా రంగు, రుచి, నాణ్యత, దిగుబడి ఆధారంగా మేలిరకం మొక్కలను ఎంపిక చేసి రైతులకు సిఫారసు చేస్తారు.

# పసికందును ఆటోలో వదిలేసిన తల్లి!



క్రైం కౌంటర్ న్యూస్, కంచరపాలెం, జనవరి 27 భర్త విడిచిపెట్టేశాడనే మనస్తాపంతో ఐదు నెలల పసికందును ఓ మహిళ మంగళవారం రైల్వే స్టేషన్? వద్ద ఆటోలో వదిలేసింది. ఇందుకు సంబంధించి కంచరపాలెం సీఐ కె.రవికుమార్? తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా వేపాడ మండలానికి చెందిన శ్రావణి (22), అర్జున్?కు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. ఉపాధి నిమిత్తం గత ఏడాది విజయవాడ వెళ్లారు. ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. అక్కడ పనులు లేకపోవడంతో సోమవారం ఉదయం జన్మభూమి ఎక్స్?ప్రెస్?లో విశాఖపట్నం బయలుదేరారు. భార్యను వదిలించుకునేందుకు అర్జున్? దువ్వాడ స్టేషన్? వద్ద రైలు దిగిపోయాడు. భర్త కోసం వెతికిన శ్రావణి...అతని ఆచూకీ లభించకపోవడంతో తనను వదిలించుకోవడానికే, ఇలా చేసి ఉంటాడని భావించింది. ఈ నేపథ్యంలో విశాఖలో దిగిన ఆమె...తనతో ఉన్న ఐదు నెలల బిడ్డను రైల్వే స్టేషన్? వద్ద ఒక ఆటోలో వదిలి వెళ్లిపోయింది. ఆర్టీసీ కాంప్లెక్స్? దగ్గరకు వెళ్లేసరికి శ్రావణి స్పృహతప్పి పడిపోవడంతో అక్కడివారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఆమె వద్ద వివరాలు తీసుకుని వేపాడలో గల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈలోగా ఆటోలో పసికందును గుర్తించిన డ్రైవర్లు వెంటనే ఆర్పీఎఫ్? సిబ్బందికి తెలియజేశారు. బాలుడిని ఆర్పీఎఫ్? సిబ్బంది వైద్యం నిమిత్తం కేజీహెచ్?కు తరలించారు. స్టేషన్? వద్ద సీసీ ఫుటేజీల ద్వారా బాలుడి తల్లి శ్రావణిగా గుర్తించి కేజీహెచ్?కు తీసుకువెళ్లారు. ప్రస్తుతం తల్లి,బిడ్డ ఆస్పత్రిలో ఉన్నారు. ఆర్థిక సమస్యలే దంపతుల మధ్య గొడవలకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. శ్రావణి భర్త కోసం ఆరా తీస్తున్నారు. కేసును వేపాడ పోలీస్? స్టేషన్?కు బదిలీ చేస్తున్నట్టు సీఐ రవికుమార్? తెలిపారు.

# వరదగట్టు తొలగించి నదిలో ఏర్పాటు చేసిన రోడ్డు

**బరితెగిస్తున్న ఇసుకాసురులు**

**వంశధార నదిలో అక్రమ తవ్వకాలు**

**టిప్పర్లతో తరలించి ఒడిశాలో నిల్వ**

**అక్కడి నుంచి విక్రయాలు**



క్రైం కౌంటర్ న్యూస్, కొత్తూరు, జనవరి 27: కొత్తూరు మండలం పోనుటూరు రెవెన్యూ పరిధిలో బంకి గ్రామానికి సమీపంలో వంశధార నది నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అక్రమార్కులు నదీ గర్భంలో యంత్రాలతో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపట్టి.. ఒడిశాకు తరలిస్తున్నారు. వరదల నివారణ కోసం వేసిన ఫ్లడ్‌బ్యాంక్ గట్టును తొలగించి.. నదిలోకి వృత్తాకార వలయం మాదిరి మార్గం ఏర్పాటు చేసుకుని మరీ అక్రమ రవాణా సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వదిలేయడం విమర్శలకు తావిస్తోంది.

కొత్తూరు మండలంలో ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అక్రమార్కులు మాత్రం పోనుటూరుకు సమీపంలో బంకి వద్ద అనధికార రీచ్ నిర్వహిస్తూ.. కాసులు సంపాదిస్తున్నారు. ఇక్కడి నుంచి రోజుకు సుమారు 300 టిప్పర్లతో ఇసుకను తరలిస్తున్నారు. ఒడిశా భూభాగంలో నిల్వ చేసి.. అక్కడి నుంచి లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక విక్రయాలు సాగిస్తున్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి ప్రాంతాలకు కూడా ఇసుక రవాణా చేసి విక్రయిస్తున్నారు. ఒక్కో టిప్పర్ లోడు రవాణా దూరం బట్టి రూ.10వేల నుంచి రూ.18వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాపై ఇంటెలిజెన్స్, స్పెషల్‌బ్రాంచ్ పోలీసులు ఆరా తీసి.. ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపినట్టు తెలుస్తోంది.

డీ-సిల్టేషన్ అనుమతి పేరుతో..

వంశధార నదిలో మట్టికట్ట తొలగింపు పేరుతో గనులశాఖ నుంచి అనుమతి తీసుకున్నారు. పోనుటూరు సమీపంలో సర్వేనెంబర్ తెలపకుండా ఆరు హెక్టార్లలో సుమారు 60వేల క్యూబిక్ మీటర్ల పరిమాణానికి డి-సిల్టేషన్(చెత్త, కావు, బురద) పనులకుగాను పాడేరుకు చెందిన ఓ సంస్థకు గతేడాది జూన్ నుంచి ఏడాదిపాటు లీజు ఇస్తున్నట్లు గనుల శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులు చూపి నదిలో రోడ్డుమార్గం ఏర్పాటు చేసి.. నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. పోనుటూరుకు సుమారు నాలుగు కిలోమీటర్లు దూరంలో .. రుగడ రహదారికి ఆనుకుని ఉన్న నదీ గర్భంలో కూడా ఇసుక అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు.

వరదలొస్తే.. ముప్పే

మారుమూల ప్రాంతంలో ఉన్న బంకి గ్రామం నిర్మానుష్యంగా ఉంటుంది. పెద్దగా ట్రాఫిక్ సమస్య ఉండదు. ఒడిశా కూడా చెంతనే ఉంది. దీంతో ఇసుకాసురులు ఇక్కడ అక్రమ రీచ్‌ను నిర్వహిస్తూ ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారని పరిసర గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వంశధార వరదల నుంచి ప్రజలను రక్షించే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్మించిన ఫ్లడ్‌బ్యాంక్‌ను తొలగించి.. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వరదలు వస్తే.. తమకు ముంపు సమస్య తప్పదని పోనుటూరు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. వరదగట్టు మళ్లీ నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ విషయమై కొత్తూరు తహసీల్దార్ వై.జోగారావు వద్ద ప్రస్తావించగా.. 'పోనుటూరు వద్ద వంశధార నది వరదగట్టు తొలగించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ప్రాంతాన్ని ఎస్ఐతో కలిసి పరిశీలించాం. వరదగట్టు తొలగింపు ప్రాంతాన్ని పూడ్చివేయాలని ఆదేశించాం. డీ-సిల్టేషన్‌కు గనుల శాఖ అనుమతి ఇచ్చింది తప్ప.. నదిలో ఇసుక తరలింపునకు అనుమతి లేదు. ఇసుక అక్రమ తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవు' అని తెలిపారు.

# నీటిని శుద్ధి చేయకుండానే సరఫరా



క్రైం కౌంటర్ న్యూస్, మార్టూరు,జనవరి27: మండలంలో మార్టూరు తర్వాత రెండో గ్రామంగా వలపర్ల గ్రామం నిలుస్తుంది. ఇంతటి పెద్దగ్రామానికి ఏళ్ల తరబడి చెరువునీటినే ఫిల్టర్ చేయకుండా వదులుతున్నారు. దీంతో ఆ నీటిని వినియోగించలేని దుస్థితి నెలకొంది. వలపర్లలో దాదాపుగా 9 వేల మంది ఓటర్లు ఉన్నారు. జనాభా 12 వేలుకు పైగానే ఉంది. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంచినీటి చెరువు ఉంది. ఈ చెరువు నుంచి నీళ్లు బావిలోకి చేరడం, అనంతరం బావి నుంచి నీరును ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు పంపిస్తారు. అక్కడి నుంచి పైప్‌లైన్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇదీ ఎంతో కాలం నుంచి వలపర్లలో జరుగుతున్నతంతు. అయితే ఈ తాగునీటిని ప్రజలు ఎక్కువగా వినియోగించడం లేదు. దాదాపుగా అందరూ ప్రైవేటుగా ఆర్ ప్లాంట్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువునీరు కలుషితంగా ఉండడంతో గ్రామస్థులు పంచాయతీ వారు సరఫరా చేసే మంచినీటిపై ఆధారపడటం లేదు. అంతేగాకుండా బావిలోని నీరును ఫిల్టర్ బెడ్స్ లేకుండా నేరుగా సరఫరా చేస్తున్నారు. దీంతో ప్రజలు ఈ నీటిని వినియోగించుకోవడానికి విముఖత చూపుతున్నారు. దీనికి తోడు గ్రామంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఓవర్ హెడ్‌ట్యాంక్ నుంచి నీరు, గ్రామంలోని అన్ని కాలనీలకు సరఫరా కావడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌కు లక్ష లీటర్లు సామర్థం ఉంది. అదనంగా మరో ఓ వర్ హెడ్ ట్యాంక్ ను నిర్మించవలసిన అవసరం ఉంది. గ్రామంలో రక్షిత మంచినీటి పథకంలో మార్పులు చేయాలని, ప్రజలకు పూర్తిగా మంచినీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయారు. వాస్తవంగా కోనంకి ఎన్ఎస్పీ పరిధిలో మెయిన్ కాలువకు సాగర్ జలాలు వచ్చినపుడు, రాజుపాలెం మేజరుద్వారా, మొదట వలపర్ల చెరువుకు జలాలు సులభంగా చేరతాయి. సాగర్ కాలువ నుంచి సుమారు 300 మీటర్లలోపే వలపర్ల చెరువు ఉంది. దీంతో కాలువకు నీళ్లు వస్తే వలపర్ల చెరువులోకి నీళ్లు చేరినట్లే. అందువలన చెరువులో నీరు ఎప్పుడూ సమృద్ధిగా ఉంటుంది. రక్షిత మంచినీటి పథకంలో అదనంగా మరో ఓవర్ హెడ్ ట్యాంక్, ఫిల్టర్ బెడ్లు ఏర్పాటుచేస్తే ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో అధ్వాన పాలన: బుగ్గన



డోన రూరల్, జనవరి 27: రాష్ట్రంలో అధ్వాన పాలన నడుస్తోందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరో పించారు. మంగళవారం డోన పట్టణం సమీపం లోని వెంకటాపురం రోడ్డులో ఉన్న ప్రైవేటు ఫంక్షన హాలులో వైసీపీ నియోజకవర్గ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డితోపా టు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈసంద ర్భంగా మాజీ మంత్రి బుగ్గన మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి మెడికల్ కాలేజీలను నిర్మిస్తే కూటమి ప్రభుత్వం వాటి ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. సమావేశంలో జడ్పీ చైర్మన పాపిరెడ్డి, డోన ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, డోన జడ్పీటీసీ బద్దెల రాజ్‌కుమార్, రాష్ట్ర మీట్ కార్పొరేషన మాజీ చైర్మన శ్రీరాములు, బేతంచెర్ల మున్సిపల్ చైర్మన చలంరెడ్డి పాల్గొన్నారు.

# సినిమా



## ఆ నమ్మకమే ఈ స్థాయికి చేర్చింది..

కానీ నేడు అదే నటి భారతదేశ అత్యున్నత భవనంలో గౌరవ అతిథిగా అడుగుపెట్టింది. దేశ ప్రధాని, రాష్ట్రపతి వంటి దిగ్గజాలు ఉన్న వేదికపై ఆమె పేరు మారుమోగింది. తన గతాన్ని తలచుకుంటూ ఆమె చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట కన్నీళ్లు పెట్టిస్తోంది. కేవలం నటిగానే కాదు, వ్యక్తిగా కూడా ఆమె ఎందరికో స్ఫూర్తి. ఇటీవల రెండో వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఈ స్టార్ బ్యూటీ, ఇప్పుడు ఢిల్లీ వేదికగా దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యారు. ఇంతకీ ఆ వేడుకలో ఆమె ఏం చెప్పింది? ఆమె ధరించిన ఆ గ్రీన్ శారీ వెనుక ఉన్న విశేషాలేంటో తెలుసుకుందాం..

రాష్ట్రపతి భవన్?లో ..

భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్?లో నిర్వహించిన 'అట్?హోమ్' రిసెప్షన్?కు సమంత హాజరయ్యారు. జనవరి 26న జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖర్ వంటి ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి మాత్రమే దక్కే ఈ అరుదైన అవకాశం సమంతకు లభించడం ఆమె అభిమానులకు గర్వకారణంగా మారింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన మాటలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. "చిన్నప్పటి నుంచి నాకు ప్రోత్సహించే వాళ్లు లేరు. ఒకరోజు నేను ఇలాంటి స్థాయికి చేరుకుంటానని చెప్పే అంతర్గత స్వరం కూడా అప్పట్లో లేదు. ఇలాంటి కలలు ఒకప్పుడు చాలా పెద్దవిగా అనిపించాయి. అయినా నేను ఆగకుండా ముందుకు సాగాను. ఈ దేశం నాకు అవకాశం ఇచ్చింది, అందుకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని" అంటూ ఆమె రాసిన మాటలు ఆమె పడిన కష్టాన్ని ప్రతిబింబించాయి.





## ఇది ఫ్లవర్ కాదండోయ్.. పవర్ ఫుల్ మెడిసిన్..!

అనాస పువ్వు .. ఇది ఒకరకమైన సుగంధ ద్రవ్యం.. ప్రతి వంటింట్లోనూ తప్పనిసరిగా ఉంటుంది. దీనినే స్టార్ పువ్వు అని కూడా అంటారు. ఇది వంటలకు రుచిని ఇవ్వడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. ముఖ్యంగా మనం తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. పేగు కండరాల కదలికలను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను దరిచేరకుండా చేస్తుంది. అనాస పువ్వును తరచూగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్యప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం...

అనాస పువ్వులో యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. జీర్ణశక్తిని పెంపొందించడంలో అనాస పువ్వు సహాయపడుతుంది. కడుపులో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యలను సమర్థవంతంగా తగ్గిస్తుంది. అనాస పువ్వు తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. రక్తాన్ని శుద్ధి చేసి గుండెకు రక్త ప్రసరణను మెరుగుపర్చడం ద్వారా హృదయ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేయడంలో అనాస పువ్వు ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనివల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్?తో బాధపడేవారు అనాస పువ్వును తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లు రాకుండా నివారిస్తాయి. మహిళల్లో పీరియడ్స్ సమయంలో వచ్చే హార్మోన్ల అసమతుల్యతను తగ్గించడంలో అనాస పువ్వు ఉపయోగపడుతుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పులను కూడా తగ్గిస్తుంది. అనాస పువ్వులోని యాంటీఆక్సిడెంట్లు అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మ సౌందర్యాన్ని రెట్టింపు చేస్తాయి.



## వీటి పవర్ తెలిస్తే అస్సలు వదలరు.

మెంతి కూరలో ఎన్నో పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. మన భారతీయ వంటకాల్లో సర్వసాధారణంగా ఉపయోగించే ఒక అద్భుతమైన ఆకుకూర. ఇది కేవలం రుచిని పెంచడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. దీనిని మెంతి లేదా మెంతి కూర అని కూడా పిలుస్తారు. రుచికి చేదుగా ఉన్నప్పటికీ, ఈ ఆకు అనేక పోషక విలువలను, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. సాధారణంగా మెంతి ఆకులో చిన్న మెంతెం, పెద్ద మెంతెం అని రెండు రకాలుంటాయి. ఈ ఆకు శరీరానికి సంబంధించిన అనేక ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ఎంతగానో సహాయపడుతుంది.

మెంతికూర  పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు:

మెంతి ఆకులో కాల్షియం, ఇనుము, ఫాస్ఫరస్?లతో పాటు ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అంతేకాకుండా, ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. ఈ పోషకాలు శరీరానికి బలాన్ని చేకూర్చి, వివిధ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయి.

లివర్ ఆరోగ్యం, డయాబెటిస్ నియంత్రణ: మెంతి ఆకు ముఖ్యంగా కాలేయ సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుంది. మధుమేహం ఉన్నవారికి ఇది చాలా మేలు చేస్తుంది. రక్తంలో షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది.

చర్మ సంరక్షణ: చర్మ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

జీర్ణక్రియ, ఇతర సమస్యలు: మెంతి ఆకు ఆకలిని పెంచుతుంది. దగ్గు, మొలలు, వాంతులు, కీళ్ల వ్యాధులు వంటి అనేక సాధారణ వ్యాధులను నివారిస్తుంది. కడుపులోని నులిపురుగులకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. అయితే, పప్పు దినుసులలో దీనిని అతిగా వేయకూడదు.. లేదంటే పప్పు చేదుగా మారుతుంది.

రక్తహీనత నివారణ: ఇందులో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను దూరం చేయడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది.

కంటిచూపు మెరుగుదల: మెంతికూరలో అధికంగా ఉండే ఫైబర్ కంటిచూపును మెరుగుపరుస్తుంది. దృష్టి లోపాలు ఉన్నవారు ఈ ఆకును తమ ఆహారంలో ఎక్కువగా చేర్చుకోవడం మంచిది.

శరీర ఉష్ణోగ్రత నియంత్రణ: శరీర ఉష్ణోగ్రత అధికంగా ఉండేవాళ్లు మెంతికూరను తీసుకోవచ్చు. ఇది శరీరానికి చలువనిస్తుంది.. వేడి వలన వచ్చే అలర్జీలను దూరం చేస్తుంది. కఫం, పిత్త, వాతం వంటి రోగాలను దరిచేరనివ్వకుండా చేస్తుంది.

జ్ఞాపకశక్తి మెరుగుదల, క్యాన్సర్ నిరోధం: మెంతి ఆకు జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులో ఉండే సఫోన్ మ్యూకలేట్ ధాతువులు క్యాన్సర్?ను నిరోధించడంలో సహాయపడతాయి.

హృదయ ఆరోగ్యం, ఇతర ప్రయోజనాలు: విటమిన్ ఎ సమృద్ధిగా ఉండటం వల్ల గుండెపోటు, అలర్జీలు, దృష్టి లోపాలు, రక్తహీనత వంటి వాటిని తొలగిస్తుంది. నరాల బలహీనతతో బాధపడేవారు కూడా మెంతి కూరను తమ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.

ఇంకా ఎన్నో ప్రయోజనాలు..

## అసలెవరీ టీమిండియా స్టార్, ఏంటి ఆ కేసు?

భారత మాజీ క్రికెటర్ జాకబ్ మార్టిన్ జనవరి 26 రాత్రి మద్యం సేవించి కారు నడుపుతూ ఆగి ఉన్న కార్లను ఢీకొట్టిన కేసులో వడోదరలో అరెస్టు అయ్యాడు. అకోటా ప్రాంతంలోని పునీత్ నగర్ సొసైటీ సమీపంలో ఈ సంఘటన జరిగిందని ఇండియా టుడే నివేదించింది. మార్టిన్ తన ఎంజీ హెక్టర్ కారును నడుపుతుండగా, మద్యం మత్తులో వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న మూడు కార్లను ఢీకొట్టాడు. మూడు వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

భారీగా శబ్దం విని సమీపంలోని ప్రజలు బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అకోటా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మార్టిన్?ను విచారించి, ప్రమాదం జరిగిన సమయంలో అతను మద్యం తాగి ఉన్నాడని నిర్ధారించారు. ఆ తర్వాత మద్యం తాగి వాహనం నడుపుతున్నందుకు అతన్ని అరెస్టు చేశారు.

అదే రోజు రాత్రి, గోత్రి మదర్స్ స్కూల్ సమీపంలోని షాలిన్ ఫ్లాట్స్ టెర్రస్?పై మద్యం సేవించినందుకు మార్టిన్?తో సహా ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ సందర్భంగా, మార్టిన్ తన కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం పార్టీ ఏర్పాటు చేసినట్లు, ఈ క్రమంలో మద్యం సేవించినట్లు తెలిపాడు.

మార్టిన్ ఇబ్బందుల్లో పడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో పావురాలపై కాల్పులకు సంబంధించిన కేసులోనూ చిక్కుకున్నాడు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మార్టిన్ అకోటా ప్రాంతం నుంచి పునీత్ నగర్ సొసైటీకి ఇంటికి తిరిగి వస్తుండగా తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో ఉండటం వల్ల స్టీరింగ్?ను నియంత్రించడంలో విఫలమవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది.

జాకబ్ మార్టిన్ క్రికెట్ కెరీర్..

జాకోబ్ మార్టిన్ కుడిచేతి వాటం మిడిల్ ఆర్డర్ బ్యాట్స్?మన్. అతను 1999, 2001 మధ్య 10 వన్డే ఇంటర్నేషనల్స్?లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ మ్యాచ్?లలో, అతను 158 పరుగులు చేశాడు. 2000లో పెర్త్?లోని లో పాకిస్థాన్?పై అతని అత్యధిక స్కోరు 39గా ఉంది.

దేశీయ క్రికెట్?లో మార్టిన్ కు అత్యంత విజయవంతమైన కెరీర్? ఉంది. అతను 1991--92 రంజీ ట్రోఫీ సీజన్?లో బరోడా తరపున ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేశాడు. జట్టులో అత్యంత విశ్వసనీయమైన బ్యాట్స్?మెన్?లో ఒకరిగా నిలిచాడు. 138 ఫస్ట్-క్లాస్ మ్యాచ్?లలో, అతను 46.65 సగటుతో 9,192 పరుగులు చేశాడు. ఇందులో 23 సెంచరీలు, 47 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

అతని ఉత్తమ సీజన్ 1998-99లో వచ్చింది. అతను ఒకే రంజీ ట్రోఫీ ప్రచారంలో 1,000 పరుగులు దాటాడు. ఈ ఘనతను చాలా తక్కువ మంది ఆటగాళ్ళు సాధించారు.



## వైభవ్, ఆయుష్ కాదు భయ్యో..

అండర్ 19 ప్రపంచకప్ 2026లో భారత జట్టు జోరు కొనసాగుతోంది. వరుసగా మ్యాచ్ లు గెలుస్తూ ఫైనల్ దిశగా సాగుతోంది. అయితే, ఇప్పటి వరకు టీమిండియా ఆటగాళ్లను వేధించిన ఓ సమస్యకు చెక్ పడింది. వైభవ్ సూర్యవంశీ లేదా కెప్టెన్ ఆయుష్ మాత్రే కానేకాదు.. అండర్-19 ప్రపంచ కప్ 2026లో టీమిండియా తరపున తొలి సెంచరీ సాధించిన ప్లేయర్ ఎవరో తెలుసా..? మిడిల్ ఆర్డర్ బ్యాట్స్?మన్ విహాన్ మల్హోత్రా నుంచి ఈ సెంచరీ రావడం గమనార్హం. టోర్నమెంట్?లో నిలకడగా ప్రదర్శన ఇస్తున్న భారత జట్టు లీగ్ దశలో ఒక్క సెంచరీ కూడా సాధించలేదు. కానీ, సూపర్ సిక్స్ రౌండ్?లోని మొదటి మ్యాచ్?లోనే వైస్-కెప్టెన్ విహాన్ అద్భుతమైన సెంచరీ సాధించడం ద్వారా ఆ నిరీక్షణకు ముగింపు పలికాడు. ఆతిథ్య జింబాబ్వేపై విహాన్ 107 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. టీమిండియా 352 పరుగుల బలమైన స్కోరును నమోదు చేయడంలో కీలకపాత్ర పోషించాడు.తొలి సెంచరీ ప్లేయర్?గా..

జనవరి 27వ తేదీ మంగళవారం బులవాయోలో జరిగిన సూపర్ సిక్స్ రౌండ్?లో భారత జట్టు తన తొలి మ్యాచ్?లో ఆతిథ్య జింబాబ్వేను ఎదుర్కొంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు భారీ స్కోర్ నమోదు చేసింది. బలమైన ఆరంభం తర్వాత, కేవలం 101 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత విహాన్ క్రీజులోకి వచ్చాడు. అక్కడి నుంచి అతను భారత ఇన్నింగ్స్?ను చక్కదిద్ది అత్యధిక స్కోరుకు తీసుకెళ్లాడు. అభిజ్ఞాన్ కుండుతో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని కూడా పంచుకున్నాడు.

సూపర్ సిక్స్?లోనూ ఆగని దూకుడు..

ఈ సమయంలో, ఎడమచేతి వాటం బ్యాట్స్?మన్ టోర్నమెంట్?లో తన తొలి అర్ధ సెంచరీని సాధించాడు. తరువాత, 49వ ఓవర్?లో, విహాన్ దానిని అద్భుతమైన బౌండరీతో సెంచరీగా మార్చాడు. 104 బంతులను ఎదుర్కొని ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఆ విధంగా, ఈ అండర్-19 ప్రపంచ కప్?లో సెంచరీ చేసిన తొలి భారతీయ బ్యాట్స్?మన్?గా విహాన్ నిలిచాడు. అతను చివరి ఓవర్ వరకు ఆడి 107 బంతుల్లో 109 పరుగులతో నాటౌట్?గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్?లో 7 ఫోర్లు ఉన్నాయి. దీంతో భారత జట్టు 8 వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com